రాజన్న

వర్సెస్

యూనియన్ ఆఫ్ ఇండియా

ఏప్రిల్ 19, 1995

[జె.ఎస్.వర్మ, ఏం/ఎస్.సుజాత మరియు వి.మారోహర్, న్యాయమూర్తులు]

సేవ చట్టము – ఎస్.పి.జి. సిబ్బందికి ఉదారంగా చెల్లింపులు – విధులలో ఉన్న సమయము నందు పొందిన శాశ్వత పాక్షిక అంగవైకల్యమునకు చెల్లింపులను గూర్చిన ప్రభుత్వము వారి ప్రకటన ప్రతి – అర్హత ప్రకారము పొందవలసిన హక్కు కొరకు ప్రతిపాదన – "చాలా ముఖ్యమైన వ్యక్తుల యొక్క రక్షణకై నిర్వహించవలసిన విధులు" ఆర్ధము – వాస్తవిక వీధుల యొక్క అప్రమాణమైన విస్తృతి – కార్మికుల పరిహార చట్టము యొక్క సూత్రము వర్తింప చేయుట – ప్రకటన పత్రము యొక్క లక్ష్యము – మానవీయ సంబంధల తీరును స్వీకరించుట.

పదాలు మరియు పద బంధాలు: "వాస్తవమైన చాలా ముఖ్యమైన వ్యక్తుల సంరక్షణ విధి;" "ఉపాధి నిర్వర్తించు సమయములో" : సేవ చట్టమును నిర్వహించు సందర్భములో కూడా కార్మికుల పరిహార చట్టము నందు సూచించిన ఆర్ధమునే ఉపయోగించాలి.

అప్పీలుదారు, ఒక ప్రత్యేక రక్షణ దలమునకు చెందిన రక్షణ సహాయకుడు, ప్రధాన మంత్రి కార్యాలయమునకు అనుబంధంగా ఉండి, ప్రత్యేక రక్షణ దళము (SPG)కు చెందిన వాహనము నందు తన విధులకు వెల్లుతున్న సమయము నందు గాయపడ్డాయి. గాయముల వలన, అప్పీలుదారు శాశ్వతమైన పాక్షిక అంగవైకల్యము చెందినందువలన. అతను VVIP రక్షణ విధులను నిర్వర్తించుటకు అనర్హుడైనాడు.

అర్హత ప్రకారము హక్కుగా పొందవలసిన మొత్తాన్ని పొందుటకై అప్పిలెంటుచే నివేదింపబడిన దరఖాస్తును, అది ప్రకటన పరిధిలోనికి రాదని ప్రభుత్వము తిరస్కరించింది. ధర్మసనము కూడా అప్పిలెందు యొక్క అర్హత ప్రకారము పొందవలసిన హక్కును తిరస్కరించింది. కావున ఈ అప్పీలు.

అప్పీలును అనుమతిస్తూ, ఈ న్యాయస్థానము, ఈ క్రింది తీర్పును ప్రకటించింది.

1. సంబంధిత అధికారులందరు ప్రకటను అర్థం చేసుకొనుటలో మానవీయ ధృక్పదం అలవరచుకొని దాని యొక్క అర్ధాన్ని ప్రకటనకు అన్వయించాలి కానీ, పాండిత్య వైఖరిని దానికి వర్తింపచేసి, ప్రకటన జారీ చేయబడిన లక్ష్యాన్ని చేరుకొనుటకు ప్రయత్నించాలి కానీ, దాని యొక్క ఉద్దేశ్యాన్ని సాధించటములో, దాన్ని జారీ చేసిన, అంగీకరించిన లక్ష్యాన్ని కించపరచవద్దు.
2. ప్రత్యేక రక్షణ దళం అను ఉన్నత వర్గానికి చెడిన రక్షణ సిబ్బంది, ప్రారంభ దళయందు, 1985 వ సంవత్సరమునందు ప్రత్యేకముగా శిక్షణ పొందిన సిబ్బందిచే భారత ప్రధాని యొక్క రక్షణ నిమిత్తము ఏర్పాటు చేయబడి తదుపరి ఒక శాసనము ద్వారా, దేని ద్వారా అది ఏర్పాటు చేయబడిందో, అది మాజీ ప్రధాన మంత్రులకు కూడా విస్తరింప చేయుచు అట్టి శాసనము సవరింపచేయబడినది. SPG ని నిర్వహించుటకు ఉన్న ప్రమాణాల కలిగిన సిబ్బంది అవసరముండుట చేత మరియు వారికి ఎక్కువ హాని మరియు ఎక్కువ అపాయము కలిగే అవకాశము ఉండుటచే వారికి కొన్ని అదనపు ప్రయోజనాలు ఇవ్వబడినవి. SPG సిబ్బంది, ఒక వేళ ఏవైనా గాయముల చేయభాదింపబడినట్లయితే వారికి ఉదారంగా చెల్లింపులు చేయుటకై మరియు ఉదార చెల్లింపులు చేయాలన్న లక్ష్యములతో ఈ ప్రకటన జారీ చేయబడింది.
3. సవరించబడిన ప్రకటన దాని యొక్క మొత్తాన్ని పెంచడమే కాకుండా SPG సిబ్బంది దరఖాస్తు చేసుకొనుటకు విస్తారమైన పరిధిని పెంచుతుంది. ఈ నియమను “నిజంగా VIP రక్షణ విధులో ఉన్నప్పుడే” అని కాకుండా, “VIP రక్షణ కొరకై వేరే విధులు నిర్వర్తించు సమయము నందు కూడా, వారు గాయపడినట్లయితే,” చెల్లింపులు చేయుటకై ఈ నియమము రూపకల్పన చేయబడింది. SPG సిబ్బంది ఉదరమైన చెల్లింపులు చేయుటకై సూత్రము. శిక్షణలో ఉన్న SPG సిబ్బంది కూడా దాని పరిధిలో చేర్చబడినారు. అతను VIP రక్షణాను చెందిన విధులనే కాకుండా, ఇతర విధులలో నిర్వర్తించుచున్నట్లుగా పరిగణించబడుతారు మరియు శిక్షణా కాలమందు కూడా అతను భరించిన గాయాలు కూడా ఈ ప్రకటన యందు యిమిదింపబడి, దానికి కొంత తక్కుబ పరిమనములో మొత్తములను పొందుటకు అర్హుడుగా పరిగణింపబడుతాడు.
4. ప్రస్తుత వాజ్యము నందు, అప్పీలుదారుడు SPG సిబ్బందిని విధి నిర్వహణలో రవాణా చేయుచున్న మరియు అందుకొరకై కేటాయించబడిన SPG వాహనము నందు సిబ్బంది నివాస

సముదాయము నుండి దక్షిణ ఖండమునకు విధులను నిర్వహించని మొత్తము ప్రయాణించుచుండగా ఒక మోటారు వాహన ప్రమాదము నందు ఏ సూత్రమైతే, ప్రమాదము, ప్రమాదము ద్వారా జరిగిందా లేక కార్మికుడి వీధి నిర్వహణ సమయము నందు జరిగిందా అను విషయాన్ని నిర్ణయించుటకు వర్తించే సూత్రమే, ఈ ప్రకటనకు కూడా వర్తించునని అవి రేడు కాక, ఒక లక్షయముతో రూపొందించబడినవి అని తెలుస్తున్నవి. అప్పిలెంటు "వాస్తవానికి VIP రక్షణ వీధి యొక్క" విస్తృతమైన అనిశ్చిత ప్రదేశముగా గుర్తించబడిన ప్రదేశమునందు మరియు ఆ ప్రదేశ నందు గల బందువునందు ఉన్నాడు. అధికార పూర్వకమైన SPG వాహనము అధికార, ఊహాజనియా విస్తృతించబడిన అధికార ప్రాంగణ మయినందువలన, అతను సిబ్బంది నివాస సముదాయము నుండి దక్షిణ ప్రాంగణమునకు ప్రయాణము చేయు సమయము నందు, అప్పీలుదారుడు వాస్తవంగా VIP రక్షణలోనే ఉన్నట్లుగా భావించాలి.

Saurashtra Salt manufacturing Co. Vs. Bai vahu Raja and others [AIR (1958) SC 881] వర్తింప చేయబడింది.

5. SPG ఉద్యోగిగా, వాస్తవ VIP రక్షణ విధులు మరియు జరిగిన ప్రమాదము మధ్య దైవాధీనంగా ఒక సంబంధము ఉంది. అది, అప్పీలుదారుని నివాస సముదాయము నుండి దక్షిణ సమూహానికి అధికార వాహనము నందు, ఉద్యోగరీత్యా ప్రయాణించు సందర్భము నందు ఆ సంఘటన జరిగింది. "వాస్తవ VIP రక్షణ విధి" అను పదముల అర్థము కార్మిక పరిహార చట్టము నందలి "ఉపాది నిర్వర్తించు సమయములో" అను పదాలకు అనుగుణ్ణంగా ఉంది. అందువలన ప్రకటన ప్రకారము చెల్లించవలసిన భాగ్యలను నిర్ణయించుటకు జరుపవలసిన పరీక్ష ఒకటే.

Maokinnon Mackenzie and Co. Pvt. Ltd. Vs. Ibrahim Mohammed Issak, [1970] 1 SCR 869 ఆదారపడింది.

లంకాషైర్ మరియు యోర్క్ శిర రైల్వే కొ. వర్సెస్ హై లే (1917) ఏ.సి. 352, సూచన చేయబడింది.

హల్స్బర్స్ లాస్ ఆఫ్ ఇంగ్లాండ్ వాల్యుమ్. 33, ఫోర్త్ ఎడిషన్ 490 సూచించబడింది.

పౌర అప్పీల్ అధికార పరిధి: పౌర అప్పీల్ నెం.4584 ఆఫ్ 1995

కేంద్ర పరిపాలన ధర్మశానను, డిల్లీ వారి ఓ.ఏ.నెం.2284 ఆఫ్ 1992 నందు 31-03-1993 నాడు ప్రకటింపబడిన తీర్పు మరియు ఆదేశముల నుండి.

అప్పీలుదారు కొరకు శ్రీ కె.ఏ.నాగరాజా.

ప్రతివాది కొరకు శ్రీ కె.టి.ఎస్.తులసి, అదనపు సొలిసిటర్ జనరల్, ఏ.సుబ్బ రావు మరియు పి.పర్మేశ్వరన్.

న్యాయస్థానము యొక్క తీర్పు – న్యాయమూర్తి జె.ఎస్.వర్మ చే ప్రకటింపబడింది.

ఇచ్చట నిర్ణయానికి గల ఏకైక ప్రశ్న ఏమంటే, “కేంద్ర ప్రభుత్వము యొక్క, కేంద్ర సచివాలయపు ప్రకటించిన తేదీ 13.06.1986 ప్రకారము ఏదైతే ప్రత్యేక రక్షణ దళము (SPG) సిబ్బందికి ఉదార పరిహారము చెల్లింపునకు రూపొందించబడిందో, దాని ప్రకారము అప్పీలుదారు రూ.50,000/- ల ఉదార పరిహారము కొరకు అర్హుడా! 20.06.1986 వ తేదినాడు అప్పీలుదారుడు SPG వాహనము నందు ప్రయాణము చేస్తూ, మోటారు వాహన ప్రమాదము నందు గాయపడినందువలన, అతను శాశ్వత పాక్షిక అంగవైకల్యమునకు గురి కబడినందున అతను అధికారము ప్రకారము పొందవలసిన మొత్తము కొరకు దరఖాస్తు చేసినాడు. ఏ ప్రకటన యందు, SPG సిబ్బంది ఎవరైతే VIP రక్షణ నిర్వహణ విధులు నిర్వర్తించు సమయము నందు గాయపడి, దాని యొక్క ఫలితంగా శాశ్వత పాక్షిక అంగవైకల్యము పొందుతారో వారికి పరిహారము చెల్లించుటను గూర్చిన ముఖ్యమైన విషయము, ఈ ప్రకటన యొక్క ముఖ్యంశముగా రూపొందించబడింది. మరియు అట్టి ముఖ్యంశ భాగము ఈ క్రింది విధంగా ఉంది:

> “(iii) వాస్తవమైన VIP రక్షణ విధులు నిర్వహించు సమయము నందు గాయపడి, తత్ఫలితంగా శాశ్వత పాక్షిక అంగవైకల్యము పొందుతారో వారికి రూ.50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే).”

దానికి సంబంధించిన వాస్తవలాన్ని అంగీకరించబడినవని. అప్పీలుదారులు ప్రత్యేక రక్షణ దళము నందు ఒక రక్షణ సహాయకూడిగా వుండి 17.09.1985 నుండి కేంద్ర సచివాలయమునకు అనుసంధనించబడినాడు మరియు ప్రధాన మంత్రి కార్యాలయముఝ్కు అనుసంధానించబడిన సిబ్బందిలో అతను ఒకలు. 20.06.1986 నాడు ఉదయము 9:00 గంటల నుండి సాయంత్రము 5:00 గంటల వరకు అతడు విధి నిర్వహణయందు దక్షిణ సమూహము, కొత్త డిల్లీ నందు హాజరుగా ఉండవలసి ఉండేను. అధికార యంతమైన ఏర్పాటు ప్రకారము, కొంత నుండి SPG సిబ్బంది, అప్పీలుదారుతో సహా, వారి యొక్క నివాస సముదాయము నుండి, ఒక SPG వాహనము నందు తీసుకొని వెల్లుతుండగా

మరియు ఆ వాహనము దక్షిణ సమూహము వైపు ప్రయాణిస్తూ రామరఖ 8.20am కు రోడ్డు ప్రమాదము నందులోబడింది, మరియ్హు అట్టి ప్రమాదము నందు అప్పీలుదారుడు గాయపడి, తత్ఫలితంగా, అతని యొక్క కాలు చిన్న దాని, శాశ్వత పాక్షిక అంగవైకల్యమునకు లోనయినాడు. ఈ అంగవైకల్య ఫలితంగా, అప్పీలుదారుడు VVIP ల రక్షణ విధులు నిర్వర్తించు విధులకు అనర్హతపొంది, అతను ప్రాధాన్యత లేని నియమాలకు మార్చబడినాడు. అందువలన అతని ప్రత్యేక బత్యము 50% నుండి 25% తగ్గించబడింది.

విధుల యందు అంగవైకల్యము పొందినానని, అందువలన 13.06.1986 నాటి ప్రకటనను అనుసరించి రూ.50,000/- ఉదార పరిహార చెల్లింపుకు అర్హుడని దరఖాస్తు చేసుకున్నాడు. అప్పీలుదారుడి యొక్క అట్టి దరఖాస్తు 23.07.1992 నాటి లేఖ ద్వారా తిరస్కరింపబడింది. ఆ లేఖ ఈ క్రింది విధంగా ఉంది.

No.8/SPG/PF/85(136)

ప్రత్యేక రక్షణ దళము

(కేంద్ర సచివాలయము)

(కొత్త డిల్లీ)

No.1, సాఫ్దర్ జంగ్ నీధి,

కొత్త డిల్లీ, 110001

తేదీ: 23 జులై, 92.

సందేశ పత్రము

శ్రీ రాజన్న, రక్షణ సహాయకుడు, ఉదారంగా చేయు చెల్లింపుల కొరకై చేసుకొన్న దరఖాస్తు, ప్రభుత్వముచే జాగ్రత్తగా పర్షిలించబడింది. కానీ, అది నియమము ప్రకారము చెల్లించుటకు వర్తించదని, అందువలన వారి దరఖాస్తు అంగీకరించలేనందువలన అట్టి విషయము మూసివేయబడింది.

Sd/-

సహాయ సంచలకుడు (పరిపాలన)

శ్రీ రాజన్న, రక్షణ సహాయకుడు,

సహాయ సంచలకుడు (సాంకేతిక),

ప్రత్యేక రక్షణ దళము ద్వారా.

అప్పుడు తనకు రావలసిన ఉదారంగ చేయు చెల్లింపయిన రూ.50,000/- రాబట్టు కొనుటకు కేంద్ర పరిపాలన ధర్మసనము, ముఖ్య న్యాయస్థానము. కొత్త డిల్లీ నందు అప్పీలుదారుడు O.A.No.2284 of 1992 ను దాఖలు చేసినాడు వాస్తవంగా "VIP రక్షణ విధులు" నిర్వర్తించు సమయము నందు అప్పీలుదారుడు గాయపడలేదనియు మరియు దాని ఫలితంగా అతడు శాశ్వత పాక్షిక అంగవైకల్యము చెందలేదని, అందువలన అది ప్రకటన పరిధిలోనికి రాదని మరియు అట్టి వాహన ప్రమాదము అప్పీలుదారు వాస్తవంగా వీధుల్లో చేరక ముందే ఉదయం 9.00 గంటలకు జరిగిందన్ని ప్రతిక సరిపై అట్టి దావాను ఎదుర్కొనడము జరిగింది. పై దోశ నివారణ వాదాన్ని అంగీకరిస్తూ ధర్మసనము అప్పీలుదారు యొక్క విజ్ఞాపనను తిరస్కరించింది. అందువలన, ప్రత్యేక అనుమతితో ఈ వినతి దాఖలు చేయబడింది.

"SPG సిబ్బందికి ఉదారంగా చెల్లించవలసిన మొత్తాలను చెల్లింపు కొరకు మంజూరు" అని పైన పేర్కొన్న ప్రకటనలో సూచింపబడిన సందర్భము నందు "వాస్తవ VIP రక్షణ నిధి" అన్న ప్రశ్న యొక్క ఆర్థన్ని నిర్ణయించడమే యిక్కడ వాస్తవమైన ప్రశ్న. ప్రతివాది తరపున అదనపు సొలిసిటర్ జనరల్ యివ్వబడిన కారణం ఏదైతే ధర్మాసనం అభిప్రాయపడితే అది, "VIP రక్షణ విడులయందు" వాస్తవంగ, తన విధుల యొక్క ప్రారంభ సమయము నుండి, ఎప్పటి నుండి అయితే అతను VIP కు రక్షణ ప్రారంభిసాడే అప్పటి నుండి అరియు, కానీ అతని ఉద్యోగానికి పోవు మరియు తిరిగి వచ్చు కాలము కాదని తెలిపింది. ప్రస్తుత సందర్భము నందు ఈ "భావ ప్రకటన" వ్యక్తీకరణ యొక్క ఆర్థము సరియైనదేనా?

1985 వ సంవత్సరము ప్రారంభము నందు ప్రధాన మంత్రి భద్రత కొరకు ప్రత్యేకము శిక్షణ పొండబడిన సిబ్బందితో రూపొందించబడిన ఉన్నత స్థాయి రక్షణ దళము అన్న విషయము అందరికీ తెలిసిందే. కాని కొంత కాలము క్రితము, అట్లు రూపొందింపబడిన శాసనము, మాజీ ప్రధాన మంతులకు కూడా వర్తింప చేయుటకై సవరింపబడింది. SPG ను నిర్మించుట కొరకై ఉన్న శ్రేణి సిబ్బంది అవసరము

ఉండుట వలన, వారు ఎక్కువ ఎక్కువ హరికర పరిస్థితులను మరి అది ప్రమాదకరమైన పరిస్థితులయందు పని చేయవలసి వున్నందువలన, వారికి కొన్ని అదనపు ప్రయోజనము సమకూర్చబడినవి. పైన తెలుపబడిన ప్రకటన, SPG సిబ్బంది గాయపడిన సందర్భము నందు ఉదారంగా చేయవలెనన్ని ఉద్దేశ్యము ఇందలి ప్రధాన లక్షణము.

24.10.1990 నాటి ప్రకటన యొక్క అనుబంధము "N" ఎంతకు మందలి 13.06.1986 నాటి ప్రకటనను సవరిస్తూ అది SPG సిబ్బందికి సంబందించిన చెల్లింపులన పెంచుతూ మరియు అది వారికి వర్తించు పరిధిని హెచ్చించిందు. అది వాస్తవంగా VIP రక్షణ విధులను నిర్వర్తించు నప్పుడే కాకుండా; వాస్తవ VIP రక్షణ నిదులకు సంబంధించిన యితర నిధులు నిర్వర్తించునప్పుడు కూడా వారు గాయపడినట్లయితే. అందువలన, ఈ పథకము ప్రకారము, ఒక వేళ SPG సిబ్బంది "VIP రక్షణ నిదులనే కాకుండా మిగతా నిదులను" నిర్వర్తించునప్పుడు వారు గాయపడినట్లయితే వారికి ఉదారంగా చెల్లింపులు చేయవలెనని ఉద్దేశ్యముతో రూపొందించబడింది. "ఉదారంగా చెల్లింపులు SPG సిబ్బందికి చేయవలెనన్న" ఈ ప్రకటన ఆ ఉద్దేశ్యముతో రూపొందింపబడింది. అట్టి ప్రకటనకు ఈ క్రింది వివరణ యివ్వబడింది.

> "ఉదారమైన చెల్లింపుల కొరకు, VIP రక్షణ విదులు మరియు ఇతర విధులు" అన్నది, శిక్షణ కాలమును కూడా చెరీ / పొందుపర్చపడి ఉంటుంది."

పైన చూపబడిన నోట్ ప్రకారము, ఒక వ్యక్తి శిక్షణలో ఉన్నది కూడా, అతను విదులలో ఉన్నట్లుగా పరిగణింపబడుతారు "వాస్తవ VIP రక్షణ నిధులు కాకుండా ఇతర నిదులు", మరియు ఆ సమయము నందు గాయపడితే. అతను ఈ ప్రకటన పరిధిలోనికి వర్తింప చేస్తూ అతను ఆ చెల్లింపులకు అర్హుడు కాకపోతే కోట తక్కువ మొత్తములో అని ప్రకటన సూచిస్తుంది. ఒక వేళ ఉదారపు చెల్లింపులకు ఇదే సూత్రము ఈ ప్రకటన ప్రకారము వర్తించునట్లయితే, ఒక వ్యక్తి వాస్తవ VIP రక్షణ నిదులకు నియమింపబడి, ఆ ప్రయోజనం కొరకు అధికార SPG వాహనము నందు, ఇతర SPG సిబ్బందితో, ఆ ప్రయోజనము వేళ్లు దారిలో ఈ సంఘటన జరిగినప్పుడు, ఆ ప్రకటన ప్రకారము ఉదారపు చెల్లింపులు సిద్ధాంతముగా రూపొందించినప్పుడు, అతను ఆ ప్రయోజనాన్ని ఎలా నిరాకరింపబడుతాడు. ఈ ప్రకటన యొక్క అంతర్లీనమైన అద్దము ఏమంటే, ఈ ప్రకటన SPG సిబ్బందికి ఈ ప్రకటనను దాతృత్వ పూర్వకంగా, ఉదార పూర్వకంగా SPG సిబ్బందికి ఉదారపూర్వకంగా చేయు విషయంలో వర్తింప

చేయాలన్నిది. ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ఇచ్చట తను రక్షణ చేయబడిన వాదనను అంగీకరించినట్లయితే అది ప్రకటన యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని విఫలము చేస్తుంది.

ఇచ్చట అప్పీలుదారుడు విధులను నిర్వహించుటకు ఇందు కొరకు కేటాయించబడిన అధికార పూర్వకమైన SPG వాహనము నందు తను నివాస గృహ సముదాయము నుండి దక్షిణ సమూహమునకు ప్రయాణించు సమయము నందు మోటారు ప్రమాదము సభవించి అందు అతడు పొందిన గాయ ఫలితంగా శాశ్వత పాక్షిక అంగవైకల్యము పొందినాడు అన్న విషయం స్పష్టంగా వాస్తవంగా ఆమోదించబడింది. అతని యొక్క రహదారి ప్రయాణను అతని యొక్క వ్యక్తి గతమైన వాహనము నందు కాని ప్రజా రవాణా సాకర్యము నాడు కాని, ఒక సామాన్య ప్రయాణికుడుగా జరుగుట లేదు కాని అది అధికార SPG వాహనము, SPG సిబ్బంది కొరకు మాత్రము ఉద్దేశించిన వాహనము నందు జరుగుతున్నది. ఈ వాస్తవాల పైన ఆధారపడి, సందర్భము నందు అధికార పూర్వక SPG వాహనము యొక్క సిబ్బంది నివాస సముదాయము మరియు దక్షిణ సమూహనకు మధ్య జరుగుతున్నా ప్రయాణానికి ఊహాజనితంగా అట్టి ప్రయాణము తమ యొక్క వీధి నిర్వహణలో అంతర్భంగంగా ఉన్నదని అనుకొనుట్లో ఎలాంటి సందేహము రాదు.

ప్రమాదం అనేది ఉద్యోగము నందు ప్రమాదము ద్వారా జరిగిందా లేక వీధి నిర్వహణలో భాగంలో జరిగిందా అని నిర్ణయించుటకు కార్మిక పరిహార చట్టము నందు నిర్వహించబడిన సూత్రన్నే ఇచ్చతి ప్రకటనకు కూడా వర్తింపచేయాలి ఎందుకంటే రెండు సూత్రాలు కూడా ఒకే ఉద్దేశ్యముతో నిర్వచించబడి రూపొందించబడినవి. అందువలన, ఈ ప్రశ్నను సంబందించి కార్మిక పరిహార చట్టము గురించి ప్రకటించబడిన కొన్ని తీర్పులను ప్రస్తావించుట ఉపయోగకరము.

సౌరాష్ట్ర ఉప్పు తయారీ కం. Vs. బాయ్ వాలు రాజ మరియు ఇతరులు AIR (1958) ఎస్‌సి 881 నందు సూచించబడిన ప్రధాన నియమం ఏమంటే:–

ఒక నియమము ప్రకారము, ఒక కార్మికుడి ఉద్యోగము, అతను ఉద్యోగ స్థలికి చేరువరకు ప్రారంభము కాదు మరియు అతను ఉద్యోగ ప్రదేశమును వదిలిన తరువాత, అతని ఉద్యోగము కొనసాగదు, కానీ అతని యొక్క ఉద్యోగ స్థానము నుండి మరియు అతని ఉద్యోగ స్థానమునకు కావలసిన ప్రయాణము మినహాయింపబడింది. కానీ, ప్రస్తుతము, ఊహాజనిత విస్తృత ఉద్యోగ పరిసరాల సిద్దాంత

ప్రకారము ఉద్యోగి ప్రయాణము చేయు ప్రాంతము మరియు తిరిగి ప్రయాణము చేయు ప్రాంతము, వాస్తవ ఉద్యోగ స్థలానికి సంబందించి, పోవు మరియు వచ్చి ప్రాంతము కూడా, ఊహాజనిత ఉద్యోగ యజమాని ప్రాంతము నందు కలుపపడింది. శ్రామికుడు, తన పని ప్రదేశమునకు యందు మరియు అతని యజమాని ప్రదేశము వాదులు యందు, సమయము మరియు స్థలము విషయములో కొంత సహేతుకమైన విస్తృతిని చూపుట అవసరమా. ప్రమాదమును నిర్ణయించు విషయములో, అది ప్రమాదము నందు జరిగిందా లేక విధులు నిర్వర్తించు సమయము నందు జరిగిందా అన్నీ విషయాన్ని, ఈ ఊహాజనిత విస్తరణ సిద్దాంతన్ని అన్నీ వేళలా దృష్టియందు ఉండుకొని నిర్ణయించాలి.

(పేరా–7)

> "…….ఒక శ్రామికుడు ప్రజా రహదారి యందు కానీ, ప్రజా స్థలము నందుకని, మరి ఇతర ప్రజల మాదిరిగానే ప్రజా రవాణా సౌకర్యము నందు మరియు అతని ఉద్యోగ రిత్య అక్కడలేదని, అతని ఉద్యోగ స్వభావము ద్వారా అతను అక్కడ హాజరుగా ఉండుట అవసరమయితే తప్ప, అతను ఉద్యోగములో లేడు అన్న విషయం దృవీకరించబడింది. ఒక కార్మికుడు అతడు యిట్ల విడిచిన క్షణము నుండి అతని పని ప్రదేశమునకు ప్రయాణములో ఉన్నంత వరకు అతను ఉద్యోగములో ఉన్నట్లు కాదు. అతను, ఉద్యోగ రిత్య పని ప్రదేశ ఊహాజనిత పరిధిలోనికి, లేదా నోషనల్ ఎక్స్ టెన్షన్ సిద్ధాంతంలోకి వచ్చే ప్రాంతం తప్ప, అతను ఉద్యోగ రీత్యా అతను ఉన్నట్లుకడు, దీనికి అవతలి పరిధి యందు ఏదేని ప్రమాదము జరిగినట్లయితే దానికి యజమాని బద్యుడు కాదు."

(పేరా – 8)

ఆ వాజ్యము నందు, కార్మికుడు యజమానిచే చేకూర్చబడవ యందు, ఒక ప్రజా రవాణా వ్యవస్థ యందు, ఇతర ప్రయాణికుల మాదిరిగానే, ఏదైతే అతను పయనమునకు అనుసరించకూడదు, అది అనుసరించినందువలన యజమాని భాద్యుడు కాలేదు. ఆ పరీక్ష ప్రస్తుత వజ్యానికి వర్తింప చేసినప్పుడు; అప్పిలెంటు, SPG అధికార వాహనము, దాని యందైతే, అతను సిబ్బంది వసతగృహ సముదాయము నుండి, దక్షిణ సమూహానికి ప్రయాణించవలసిన అవసరము కలది, అందు ప్రయాణించుచున్నాడు; మరియు అట్టి వాహనము SPG సిబ్బందికి తప్ప వేరెవరికి అందుబాటులో ఉండదు. అందువలన అప్పీలు దారుడు VIP రక్షణ విధులు నిర్వర్తించవలసిన, ఈ ఊహాజనితంగా విస్తరించబడిన ప్రాంతములో

ఉన్నట్లే. మరో విధంగా చెప్పాలంటే, SPG వాహనము అనునది, విస్తరించబడిన అధికార ప్రాంతముగానే పరిగణించబడుతుంది, కాబట్టి అప్పీలు దారుదు, సిబ్బంది నివాసముల నుండి దక్షిణ ప్రాంతమునకు, ఈ పరిస్థితులలో ప్రయాణించునప్పుడు, అతడు వాస్తవ VIP రక్షణ విధులందు ఉన్నట్లుగా పరిగణించబడలి.

Maokinnon Mackenzie and Co. Pvt. Ltd. Vs. Ibrahim Mohammed Issak, [1970] 1 SCR 869 ఈ ప్రయోజనం కోసం పరీక్ష క్రింది విధంగా సూచించబడింది:

> "చట్ట పరిధిలోనికి వచ్చుటకు, ప్రమాదము వలన జరిగిన గాయము, ఉద్యోగము వలన జరిగిన ప్రమాదము నందు, మరియు ఉద్యోగ నిర్వహణ యందు జరిగిన ప్రమాదము, ఈ రెండింటి ద్వారా ఉత్పన్నమయి ఉండాలి. "ఉపాధి సమయములో" ఉన్న పదాలు, "కార్మికుదు ఏ పని నిర్వహణ కొరకైతే నియమింపబడినదో, దాని యొక్క అనుబంధించమైనది" అని అర్ధము. "ఉద్యోగము నుండి సభవించబడినది" అన్న పదాలకు "ఉపాధి నిర్వహణ సమయము నందు, అట్టి పనియొక్క హానికర సంబంధమైన పనులను యజమాని అప్పగించినందువలన జరిగినదిగా భావించాలి, మరియుయ అట్ల కనట్లయితే కార్మికుడు గాయపడి ఉండేవాడు కాదు" అని అర్ధము. మరో విధంగా చెప్పాలంటే ఉద్యోగానికి మరియు ప్రమాదానికి మధ్య అహస్మీకమైన సంబంధము ఉండాలి, "ఉద్యోగ రీత్యా ఉత్పన్నమైనది" అన పదము, ఉద్యోగ నిర్వహణ రీత్యాకే పరిమితం కబడలేదు. ఈ పదబందము ఉద్యోగ స్వభావము, ఉద్యోగ నిబందనలు, భాద్యతలు మరియు అతను గుణ సంఘాలలకు కూడా వర్తిస్తుంది. పైన్ సంబందించిన వాటిలో, కార్మికుడు తన యొక్క వీధి నిర్వహణ యందు, ఏదైన పైన ఉదహరించిన సంఘం ద్వారా ప్రత్యేకమైన ఆపదయందు గాయపడితే అన్న దానికి పైన చూపబడిన "పదబంధము వర్తిస్తుంది." వేరే విధంగా చెప్పాలంటే, ఉద్యోగము నిర్వహణ యందు కూడా కొన్ని ప్రమాదము చేత, అట్టి సంఘన జరిగినట్లయితే, పరిహారము కొరకు చేయబడిన దరఖాస్తు, ఒక వేళ అది కార్మికుడి యొక్క స్వంత అజాగ్రత్త అయితే తప్పు, అది పరిహార దరఖాస్తు అనుమతించబడాలి....."

(872-873 పేజీలు)

ఇది ప్రమాదానికి మరియు ఉద్యోగానికి మధ్య ఒక ఆకస్మిక సంబందాన్ని కానీ ఉద్యోగ రీత్యా సంబంధము కల సంఘటనకు సంబంధించి అపాయ్యానికి గాని సంబంధించినది అయి ఉండాలి. లంకాశైర్ మరియు యార్క్ శైర్ రైల్వే కొ. Vs. హై లే, [1917] ఏ.సి.352 ను ప్రభువుల సభచే వెలువరించబడిన ఒక తీర్పు నందు సూచింపబడిన ఒక పరీక్ష ఈ విధంగా ఉంది.

> "నా యొక్క అభిప్రాయము నందు, ఒక పరీక్ష ఏదైతే శాసనము యొక్క పదాల ద్వారా ఉత్పన్నమవుతున్నదో మరియు ఇది సర్వ సాధారణంగా కొంత సహాయకారిగా ఉంటుందో, అది ఏ విధంగా నైనా వర్తిస్తుంది. అది ఏమంటే. గాయపడిన వ్యక్తి ప్రమాదానికి గురి కావడము అనునది, అతని ఉద్యోగములో భాగమా లేక అట్లు చేయుట వలన గాయం జరిగిందా? ఒక వేళ అది నిజమైతే, ఆ ప్రమాదము ఉద్యోగము వల్లనే జరిగింది......"

హల్స్ బురిస్ లాస్ ఆఫ్ ఇంగ్లాండ్, వాల్యూమ్ 33, నాల్గవ ఎడిషన్ నందు దాని యొక్క సారాంశము ఈ క్రింది విధంగా యివ్వబడింది.

> "490: పనికి వెళ్ళునప్పుడు మరియు తిరిగి వచ్చు ప్రమాదము."
>
> సాధారణంగా ఉద్యోగి "పని యొక్క స్థాలాని చేరిన తరువాత" అతని ఉద్యోగము ప్రారంభమవుతుంది. తన యొక్క ప్రయాణాన్ని "పరికి మరియు పని నుండి" అన్న దానిని విస్తరించుటకు, ఆ ప్రత్యేక సమయము నందు, అతడు ప్రత్యేక పద్దాలు మరియు ప్రత్యేకమైన దారి యందు, తన యొక్క సేవ ఒడంబడిక యందు గల నిబంధనలను, స్పష్టమైన విధంగా అనుసరిస్తునట్లుగా చూపించాలి. దీనిని నిర్ధారించడానికి ఒక మార్గము ఏమంటే – ఇల్లు అనేది ఉద్యోగి యొక్క స్థానము, అచ్చటి నుండి అతను పని నిర్వర్తించుట అతని వీధి; మరియు అతని యొక్క స్థానము నుండి, పని ప్రదేశానికి ఒక సూటియైన మార్గము ద్వారా ప్రయాణిస్తున్నాడ లేక ఆ ప్రయాణము ఉద్యోగ నిర్వహణకై ఒక సంఘటన మాత్రమే మరియు అది విధినిర్వహణకు కేవలము సన్నాహకమైనా? ఒక వేళ అది వ్యక్తిగా రహదారిపై ఆ ప్రమాదము జరిగిన స్థలము నందు తన ఉద్యోగ రీత్యా, అతను ఆ గోళన్ని ఉద్యోగ రీత్యా మాత్రమే చూశాడు. అందువలన అట్టి ప్రమాదము ఉద్యోగ నిర్వహణ యందు మాత్రమే జరిగింది. ఉద్యోగి తన ఉద్యోగ రీత్యా అట్టి

హానికి గిచేయబడ్డడా లేక బహిరంగ రహదారిని సాధారణ ప్రజలు ఉపయోగించు సంధార్భము నందు అట్టి హాని జరిగింది, అన్నది ఇక్కడ ప్రశ్న.”

(పేజీలు 369–370)

496. యజమాని యొక్క వాహనము నందు ప్రయాణించునప్పుడు జరిగిన ప్రమాదములు.’

యజమాని చేత అంత రింగకమైన లేదా స్పష్టమైన సూచనలచేత, తన యొక్క ప్రదేశము నుండి, పని ప్రదేశమునకు, ఏదేని యజమాని చేత నిర్వహించబడిన లేదా యజమాని తరపున నడుపబడిన లేక, యజమాని యొక్క ఏర్పాటు చేయబడుట చేత వేరొకరి చేత సమకూర్చబడిన వాహనము నందు ప్రయాణించినప్పుడు ఆ జరిగినత్తి ప్రమాదము ఉద్యోగము నందు లేదా ఉద్యోగము నిర్వర్చించు సమయము నందు జరిగినట్లుగా భావించాల, మరియు ఉద్యోగి – సంపాదన పరుడు ఆ వాహనము నందు ప్రయాణించవలసిన అవసరము లేనప్పటికి కూడా, అందు ప్రయాణించవలసినట్లయితే, అది యజమాని ద్వారా ఏర్పాటు చేయబడినందువలన, కానీ అది ప్రజా రవాణా సౌకర్యము చేత నడిపించనట్లయితే కూడా అది ఉద్యోగ ఫలితంగా లేదా ఉద్యోగము నిర్వర్చించు సమయము నందు జరిగిన ప్రమాదంగా భావించాలి.

(ప్రాధాన్యత యివ్వబడింది)

అప్పీలుదారుడు తన యొక్క SPG ఉద్యోగ రీత్యా మరియు VIP రక్షణ విధుల యందు ఉండగా మరియు తన ఉద్యోగ రీత్యా, అధికార పూర్వక ఏర్పాటు ప్రకారము, తమ నివాస సముదాయము నుండి దక్షిణ సమూహమునకు SPG వాహనము నందు ప్రయాణించు చుండగా జరిగినందున, అట్టి సంఘటనకు మరియు అతను గాయపడుటకు మధ్య అహస్మీకమైన సంబద్ధము వున్నదనుటలో ఎట్టి సందేహము లేదు. కాబట్టి, మా అభిప్రాయము నందు “వాస్తవమైన VIP రక్షణ భాద్యత” ప్రకటన యందు సూచించినట్లుగా, కార్మిక పరిహార చట్టము నందు సూచింపబడిన ఉద్యోగ నిర్వహణ సమయము నందు సూచింపబడినట్లుగా, పరిహారమును నిర్ణయించవలసిన ఒకే మాదిరి ప్రశ్నగా మరియు బాధ్యతను నిర్ణయించవలసిన విషయమునందు కూడా మరియు ప్రకటన ప్రకారము పరిహారము చెల్లింపు విషయములో కూడా; ఈ సూత్రాన్ని అదే విధంగా అన్వయించాలి. మా అభిప్రాయమునందు, ప్రకటనలో

ఉపయోగింపబడిన పరిభాషను కఠినమైన మరియు సంకుచితమైన రీతిలో అన్వయించుట యందు ధర్మసనను తప్పిదము చేసింది.

ఇందు విషయములో సంబంధిత అధికారుల ప్రకటన యందు పొందుపరచిన పాదజాలాన్ని అన్వయించుట యందు మానవీయ మరియు ఉదార వర్గాన్ని, ప్రకటన యొక్క లక్ష్యాన్ని చేరుటకు, భాషా పాండిత్యాన్ని ఉపయోగించ కుండా, అనుసరించాలని అధికారులకు సూచించుటకు ఇబ్బంది పడుతున్నాము. ప్రకటన యందు రూపొందించబడిన పథకము సరియైన రీతిలో అమలు పరచనట్లయితే, దాని యొక్క ఉద్దేశ్యము విఫలముచెంది. దాని యందు వాగ్దానము చేయబడిన ప్రతిపాదన వైఫల్యము చెందుతుంది.

ఫలితంగా, ఈ నివేదన, రూ.10,000/– ఖర్చులతో అనుమతించబడింది.

నివేదన అనుమతించబడింది.